
గురువారం
26-09-2024
# ముందడుగు
దినపత్రిక
సంపుటి: 1, సంచిక: 467 పేజీలు: 4 | ₹6
SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD
EPAPER.MUNDADUGU.COM

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



నవంబర్ నెలలో ఢిల్లీలో కృత్రిమ వర్షా లు

మిగతా 2లో



హైడ్రాకు 169 మంది సిబ్బంది కేటాయింపు

మిగతా 2లో



తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్

మిగతా 3లో



సిఒఎస్ గర్భాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది

మిగతా 3లో

# కాంగ్రెస్‌లో బంధుప్రీతి కనిపిస్తోంది

## బిజెపికి పెరుగుతున్న ప్రజల మద్దతు

## హరియాణాలో ప్రచారంలో ప్రధాని మోడీ



ముందడుగు హరియాణా:

రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ(భాజపా)కు ప్రజల మద్దతు పెరుగుతోందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. హరియాణాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు.

దీంతో కాంగ్రెస్‌కు ఆశలు సన్నగిల్లుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉన్నా..బంధుప్రీతి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి పురుడుపోసుకుందని దుయ్యబట్టారు. ఆ పార్టీ హరియాణాను వారి వారసులకు, మధ్యవర్తులకు అప్పగించిందని మండిపడ్డారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయ, పరిశ్రమల రంగాల్లో దేశం అగ్రస్థానంలో ఉందని ప్రధాని పేర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధితోనే దళితులు, పేదల సాధికారత ముడిపడి ఉందని అంబేద్కర్ పేర్కొన్నారని తెలిపారు.



# ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి

## బీసీ కులగణన కార్యాచరణ పూర్తి చేయండి

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

ముందడుగు తెలంగాణ:


దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాలని సూచించారు. గృహనిర్మాణశాఖపై సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి మిగతా 2లో

# తేలికైన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను రూపొందించిన డీఆర్‌డీవో

## వివరాలు వెల్లడించిన రక్షణశాఖ

ముందడుగు జాతీయం:

అత్యధిక ముప్పు స్థాయిలను ఇది సమర్థవంతంగా ఎదుర్కొనే తేలికైన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను డీఆర్‌డీవో రూపొందించింది. ఐఐటీఢిల్లీతో కలిసి వీటిని తయారు చేసినట్లు రక్షణ శాఖ బుధవారం వెల్లడించింది. మిగతా 2లో





02

# హైడ్రాకు 169 మంది సిబ్బంది కేటాయింపు

## తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

ముందడుగు
గురువారం, 26-09-2024, హైదరాబాద్

# నవంబర్ నెలలో ఢిల్లీలో కృత్రిమ వర్షాలు

## పర్యావరణశాఖ మంత్రి గోపాల్‌రాయ్.. గరిష్ట స్థాయిలో వాయు కాలుష్యం

**ముందడుగు ఢిల్లీ:**

దేశ రాజధాని ఢిల్లీలో గాలి వీచే వేగం తగ్గిపోవడం వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులతో పాటు వాహన కాలుష్యం అధికం కావడం ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. అయితే నవంబర్‌లో వాయు కాలుష్యం గరిష్ట స్థాయికి చేరుకునే అవకాశం ఉండటంతో ఆ నెలలో కృత్రిమ వర్షాలు కురిపించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లుగా పర్యావరణశాఖ మంత్రి గోపాల్‌రాయ్ పేర్కొన్నారు. వాయు కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి ఈ విధమైన చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆయన తెలిపారు. "నవంబర్ 1 నుంచి 15 వరకు రాజధాని ప్రాంతంలో కృత్రిమ వర్షాలు కురిపించేందుకు యత్నిస్తున్నాం. చలికాలంలో వాయు కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి 21 పాయింట్ల కార్యాచరణ ప్రణాళికను రూపొందించాం. కృత్రిమ వర్షాలు కురిపించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కేంద్ర పర్యావరణ మంత్రికి లేఖ రాశాం. కేంద్ర సమాధానం కోసం ఎదురు చూస్తున్నాం" అని మంత్రి పేర్కొన్నారు.



20162023 మధ్య రాజధాని ప్రాంతంలో వాయు కాలుష్యం 34.6 శాతం తగ్గిందని మంత్రి తెలిపారు. దిల్లీలో నాలుగేళ్లలో దాదాపు రెండు కోట్ల చెట్లను నాటామని, అందువల్లే వాయు కాలుష్యాన్ని తగ్గించగలిగామని చెప్పారు. అత్యధికంగా కాలుష్యం ఉన్న ప్రాంతాలను డ్రోన్ల ద్వారా రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తామన్నారు. రాజధాని ప్రాంతంలో కాలుష్యాన్ని పర్యవేక్షించేందుకు పర్యావరణ మంత్రిత్వ శాఖ, రవాణా మంత్రిత్వ శాఖ, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ దిల్లీ, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ సిబ్బందితో సహా 86 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు.

# ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సమీక్ష నిర్వహించారు. బీసీ కులగణన కోసం వెంటనే కార్యచరణ ప్రారంభించి, వేగంగా పూర్తి చేయాలని బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులకు ముఖ్యమంత్రి తెలిపారు. బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు సచివాలయంలో సీఎంను కలిశారు. రాష్ట్రంలో బీసీ కులగణనకు అనుసరించాల్సిన విధి విధానాలపై ముఖ్యమంత్రితో కమిషన్ ఛైర్మన్, సభ్యులు చర్చించారు. బీసీ కులగణన ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన చర్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలకు వెళ్లి అక్కడి విధానాలను పరిశీలించాలని సీఎం తెలిపారు. బీసీ కులగణన వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని సీఎం హామి ఇచ్చారు.

# తేలికైన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను రూపొందించిన డీఆర్‌డీవో

(మొదటిపేజీ తరువాయి)

దీని ముందు, వెనక ఉండే కవచాలు 360 డిగ్రీల రక్షణను అందజేస్తాయని వెల్లడించింది. డీఆర్‌డీవో, ఐఐటీ ఢిల్లీ పరిశోధకులు సంయుక్తంగా ఈ తేలికపాటి బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను రూపొందించాయి. దీనికి ( అడ్వాన్స్‌డ్ బాలిస్టిక్ ఫర్ హైఎనర్జీ డిఫీట్ ) అని పేరు పెట్టారు. వీటిని ఐఐటీ దిల్లీలోని డీఆర్‌డీవో ఇండస్ట్రీ అకాడమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో అభివృద్ధి చేశారు. దీని సాంకేతిక పరిజ్ఞానాన్ని మూడు పరిశ్రమలకు బదిలీ చేసేందుకు ఈ కేంద్రం సిద్ధంగా ఉందని రక్షణ శాఖ వెల్లడించింది. 8.2 కేజీలు, 9.5 కేజీల కనీస బరువుతో వివిధ బీఐఎస్ ప్రమాణాల మేరకు వీటిని రూపొందించినట్లు.. 360 డిగ్రీల రక్షణను అందించే ముందు, వెనక కవచాలు ఇవి కలిగి ఉంటాయని రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ జాకెట్లను పాలిమర్లు, స్వదేశీ బోరాన్ కార్బైడ్ సిరామిక్ పదార్థాలు ఉపయోగించి తయారు చేసినట్లు తెలిపింది.

# హర్యానాలో జేసీబీలతో ఎన్నికల ప్రచారం

## వాహనాలుగా ఉపయోగిస్తున్న పలు పార్టీలు



**ముందడుగు హర్యానా:**

ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతోన్న హరియాణాలో ఎక్కడ చూసినా జేసీబీలే దర్శనిమిస్తున్నాయి. ప్రజల నుంచి భారీ స్పందన వస్తుండడంతో రాజకీయ పార్టీలన్నీ వీటినే తమ వాహనాలుగా వినియోగిస్తున్నాయి. దీంతో అక్కడ బుల్డోజర్లకు భారీ డిమాండ్ పెరిగింది. బుల్డోజర్ న్యాయం పేరుతో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారి ఇళ్లను కూల్చివేసే ప్రక్రియను పలు రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్నాయి. దీంతో జేసీబీ వస్తుందంటేనే అక్రమార్కుల్లో దడ పుట్టించేలా మారిపోయాయి. యూపీలో తొలుత మొదలైన ఈ ధోరణి.. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకూ పాకింది. ఇలా బుల్డోజర్ న్యాయం', బుల్డోజర్ రాజకీయాలు అనే పదాలను వాడిన ప్రధాన రాజకీయ పార్టీలు.. ఇప్పుడు అదే వాహనాన్ని ప్రచారంలో విస్తృతంగా వాడుకుంటున్నాయి. జేసీబీ బ్లేడ్‌లపై కూర్చొని పూలు చల్లుతూ, నృత్యాలు చేస్తూ పార్టీ కార్యకర్తలు ఫుల్ జోష్‌తో ప్రచారంలో దూసుకుపోతున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో 16 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ..

## ఉత్తర్వులు జారీ చేసిన బాబు ప్రభుత్వం

**ముందడుగు ఆంధ్రప్రదేశ్:**

ఏపీకి చెందిన 16 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం స్థానచలనం కలిగించింది. ఈ మేరకు బుధవారం బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది. సీఐడీ ఐజీగా వినీత్ బ్రిజ్‌లాల్, పీఅండ్‌ఎల్ ఐజీగా ఎం రవిప్రకాశ్, ఇంటెలిజెన్స్ ఐజీగా రామకృష్ణను బదిలీ చేసింది. ఇంటెలిజెన్స్ ఎస్పీగా ఫకీరప్ప, డీజీపీ కార్యాలయంలో డీఐజీ అడ్మిన్‌గా అమ్మిరెడ్డి, రోడ్ సేఫ్టీ అథారిటీ డీఐజీగా సీహెచ్ విజయరావు, శాంతిభద్రతల ఏఐజీగా సిద్దార్థ్ కౌశల్, విశాఖ శాంతిభద్రతల డీసీపీగా మేరీ ప్రశాంతి, అనకాపల్లి ఎస్పీగా తుహిన్ సిన్హాకు బాధ్యతలు అప్పగించింది. ఏపీఎస్పీ 3 బెటాలియన్ కమాండెంట్‌గా దీపిక, ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జీ రాధిక, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్పీగా ఆరిఫ్ హఫీజ్, పీటీవో ఎస్పీగా కేఎస్‌వీ సుబ్బారెడ్డిని నియమించింది. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని బాపూజీ అట్టాడకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్టీఆర్ కమిషనరేట్‌లో క్రైమ్ డీసీపీగా తిరుమలేశ్వర్‌రెడ్డిని నియమించగా.. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని శ్రీనివాసరావును ఆదేశించింది.

# హైడ్రాకు 169 మంది సిబ్బంది కేటాయింపు



**ముందడుగు హైదరాబాద్:**

హైదరాబాద్ నగరంలో చెరువులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రాకు సిబ్బందిని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 169 మందిని హైడ్రా కోసం కేటాయించింది. నలుగురు అదనపు కమిషనర్లు, ఐదుగురు డీసీపీలు, 16 మంది ఎస్సైలు, 60 మంది పోలీసు కానిస్టేబుళ్లు, 12 మంది స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, 10 మంది అసిస్టెంట్ ఇంజినీర్లను డిప్యూటేషన్‌పై హైడ్రా కోసం పనిచేయనున్నారు. అదనపు సిబ్బంది కేటాయింపుతో హైడ్రా మరింత దూకుడుగా పనిచేయనుంది. హైడ్రాను బలోపేతం చేసే దిశగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.

ముందడుగు
గురువారం, 26-09-2024, హైదరాబాద్

తమ స్టార్మ్ సీరీస్ యొక్క ప్రత్యేక ఎడిషన్స్ ను విడుదల చేసిన

## జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా

MORRIS GARAGES
Since 1924

ముందడుగు హైదరాబాద్:

ఎంజి హెక్టర్ ప్రత్యేకమైన ఎడిషన్ 'స్నోస్టోర్మ్' విడుదల గురించి జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ఈరోజు ప్రకటించింది. ఇది భారతదేశపు మొదటి ఇంటర్నెట్ ఎస్ యువి మరియు అస్టర్ యొక్క బ్లాక్ స్టోర్మ్ '2024 పరిమితమైన ఎడిషన్' – ఇది తన శ్రేణిలో భారతదేశపు అత్యంత ఆధునికమైన ఎస్ యువి. ఈ విడుదల గురించి మాట్లాడుతూ, సతీందర్ సింగ్ బాజ్వా, ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా మాట్లాడుతూ "మేము హెక్టర్ స్నోస్టోర్న్ మరియు బ్లాక్ స్టోర్మ్ ఎడిషన్ ను నేడు పరిచయం చేయడానికి ఉత్సాహంగా ఉన్నాము. ఈ ప్రత్యేకమైన ఎడిషన్స్ మార్కెట్ అభిప్రాయాలు మరియు కస్టమర్ల ప్రాధాన్యతలపై బహుళ ఎంపికలతో ఉత్తేజభరితమైన మరియు వినూత్నమైన ఉత్పత్తులను వారికి అందచేయడం ద్వారా అందచేయడానికి మా నిబద్ధతను ప్రతిఫలిస్తాయి అన్నారు.

## తెలంగాణలో పలు జిల్లాలకు
# ఎల్లో అలెర్ట్

### భారీ వర్షాలు కురిసే అవకాశం
### హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడి



ముందడుగు తెలంగాణ:

తెలంగాణలోని పలు జిల్లాల్లో బుధవారం, గురువారం భారీ వర్షాలు కురిసే అవకాముందని వాతావరణశాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. గురువారం ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు వచ్చే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులూ వీస్తాయని వెల్లడించింది. బుధవారం హైదరాబాద్‌లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, గురువారం తేలికపాటి వర్షాలు కురిసే అవకాముందని తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగిన అల్పపీడనం బుధవారం బలహీనపడినట్లు తెలిపింది.

## పోకో ఎంఆర్‌పీ క్యాంపెయిన్ ద్వారా ఫ్లిప్‌కార్ట్
# బిగ్ బిలియన్ డేస్ సేల్




ముందడుగు హైదరాబాద్:

అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వినియోగదారు టెక్నాలజీ బ్రాండ్ పోకో ఇండియా, దాని అద్భుతమైన ఎంఆర్‌పీ క్యాంపెయిన్‌తో ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్‌ను మరింత ఘనంగా ఆచరించుకునేలా చేసేందుకు సిద్ధమైంది. సంప్రదాయక 'ఎంఆర్ పి'కి ఒక ట్విస్ట్‌ను తీసుకువస్తూ, పోకో దాని స్వంత 'మ్యాడ్ రిటైల్ ప్రైస్'ని ప్రారంభించింది. ఈ వినూత్న ప్రయత్నం ద్వారా ప్రీమియం సాంకేతికతను అసాధారణంగా సరసమైన ధరకు అందించే మ్యాడ్ డీల్స్‌ను వినియోగదారులకు అందించడం ద్వారా రిటైల్ ధరల భావనను పునర్నిర్వచించింది. తన అగ్రశ్రేణి పరికరాలపై గణనీయమైన తగ్గింపుతో, పోకో అత్యాధునిక సాంకేతికత అందరికీ అందుబాటులో ఉండేలా చూస్తోంది. అదనంగా, వినియోగదారులు ఎంచుకున్న బ్యాంక్ ఆఫర్‌లతో తక్షణ పొదుపు ప్రయోజనాన్ని పొందవచ్చు. ఈ సేల్‌ను టెక్ ఔత్సాహికులకు అతిపెద్ద పండుగగా మార్చుతోంది. పోకో ఎఫ్6 5జీ, తదుపరి తరం ఏఐ విభాగంలో అత్యంత శక్తివంతమైన ఫోన్ కాగా, స్నాప్‌డ్రాగన్® 8s జెన్ 3 ప్రాసెసర్‌ను కలిగి ఉంది.

## సిఓఎస్ గర్భాన్ని
# ఎలా ప్రభావితం చేస్తుంది

ముందడుగు హైదరాబాద్:



పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ అనేది పునరుత్పత్తి వయస్సు గల స్త్రీలలో 813% మందిని ప్రభావితం చేసే హార్మోన్ల పరిస్థితి. హార్మోన్ల అసమతుల్యత ఆండ్రోజెన్ స్థాయిలను పెంచుతుంది, ఇది అండాశయాలలో చిన్న ద్రవంతో నిండిన సంచులు ఏర్పడటానికి దారితీస్తుంది మరియు అండాశయాల బయటి షెల్ గట్టిపడటానికి కారణమవుతుంది లేదా రక్తంలో ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది. ఈ కారకాలన్నీ నెలవారీ అండోత్సర్గము చక్రంతో జోక్యం చేసుకోవచ్చు, ఇది సాధారణంగా సక్రమంగా లేదా తప్పిపోయిన కాలాల ద్వారా గుర్తించబడుతుంది. హైదరాబాద్‌లోని బిర్లా ఫెర్టిలిటీ మరియు ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ అలిమిలేటి ఝాన్సీ రాణి మాట్లాడుతూ, "పిసిఓఎస్ అనేది స్త్రీ యొక్క ఋతు చక్రం, పిల్లలను కలిగి ఉండే సామర్థ్యాన్ని ప్రభావితం చేసే ఆరోగ్య సమస్య. పెరిగిన మగ హార్మోన్ల కారణంగా, ముఖం మీద జుట్టు పెరగడం మొదలైన వాటి వల్ల శారీరక రూపం కూడా ప్రభావితమవుతుంది. నడుము చుట్టూ బరువు పెరగడం వల్ల ఊబకాయానికి దారితీయవచ్చు." పరిస్థితి ప్రతి స్త్రీని భిన్నంగా ప్రభావితం చేస్తుంది; అయినప్పటికీ, అండోత్సర్గము సమస్యలు వంధ్యత్వానికి అత్యంత సాధారణ కారణం. అటువంటప్పుడు, టెస్టోస్టిరాన్ ఉత్పత్తి పెరగడం లేదా అండాశయాలపై ఫోలికల్స్ పరిపక్వం చెందకపోవడం వల్ల అండోత్సర్గాన్ని నిరోధించవచ్చు, ఇది గర్భం దాల్చడం కష్టతరం చేస్తుంది.

ముందడుగు
గురువారం, 26-09-2024, హైదరాబాద్

# అపోహలను తొలగించడం

## భారతదేశంలో ఐవిఎఫ్ అపోహలు

ముందడుగు హైదరాబాద్:

ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ ఇటీవలి సంవత్సరాలలో సంతానం లేని జంటలకు చికిత్స ఎంపికగా బాగా ప్రాచుర్యం పొందింది. కానీ భారతదేశంలోని సాధారణ జనాభా ఈ సాంకేతికతను ఎలా చూస్తుందో ప్రభావితం చేసే అనేక తప్పుడు నమ్మకాలు ఇప్పటికీ ఉన్నాయి. ఈ అపోహలు జంటలు అవసరమైన సంరక్షణను పొందకుండా నిరోధించవచ్చు, దీని ఫలితంగా గర్భం దాల్చే అవకాశాలు కోల్పోవచ్చు.

ఒక సాధారణ అపోహ ఏమిటంటే వంధ్యత్వం ప్రమాదకరమైనది మరియు ప్రమాదాలతో నిండి ఉంటుంది. వాస్తవానికి, వంధ్యత్వం అనేది సురక్షితమైన, నిరూపితమైన ప్రక్రియ, ఇది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది జంటలకు సహాయం చేసింది. వైద్య సాంకేతికత మరియు విధానాలలో మెరుగుదలలు ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ యొక్క భద్రత మరియు ప్రభావాన్ని బాగా మెరుగుపరిచాయి. ఈ నియంత్రిత ప్రక్రియలో తల్లి మరియు బిడ్డ ఆరోగ్యం మరియు శ్రేయస్సును రక్షించడానికి అనేక నియమాలు ఉన్నాయి. బిర్లా ఫెర్టిలిటీ & ఐవిఎఫ్ హైదరాబాద్‌లోని ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎ. ఝూన్సీ రాణి నొక్కిచెప్పారు, “భారతదేశంలో ఐవిఎఫ్ గురించి చాలా అపోహలు ఉన్నాయి, అవి సురక్షితం కాదు లేదా సంపన్నులకు మాత్రమే. వాస్తవానికి, ఐవిఎఫ్ అనేది సురక్షితమైన, బాగా స్థిరపడిన ప్రక్రియ, ఇది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది జంటలకు సహాయం చేసింది. సాంకేతికతలో పురోగతి దీనిని మరింత అందుబాటులో మరియు సరసమైనదిగా చేసింది.

# సంతానోత్పత్తి సంరక్షణ విధానాలను అన్వేషించడం

## భారతదేశంలో జంటల కోసం ఎంపికలు




ముందడుగు హైదరాబాద్:

భారతదేశంలో సంతానోత్పత్తి సంరక్షణ యొక్క ప్రకృతి దృశ్యం ఇటీవలి సంవత్సరాలలో నాటకీయంగా మారిపోయింది, గర్భం ధరించడంలో సమస్య ఉన్న జంటలకు అనేక ఎంపికలను అందిస్తోంది. దేశంలోని జంటలలో 10% మరియు 15% మధ్య వంధ్యత్వానికి గురవుతున్నారని ఇటీవలి డేటా సూచిస్తుంది, ఇది చాలా మంది వైద్య సంరక్షణను కోరుకునేలా చేస్తుంది. జంటలు ఇప్పుడు పునరుత్పత్తి సాంకేతికతలో మెరుగుదలల కారణంగా వారి నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి అనుకూలీకరించబడిన విభిన్న సంతానోత్పత్తి చికిత్స ఎంపికలను పరిశోధించవచ్చు.

"భారతదేశంలో సంతానోత్పత్తి సంరక్షణ గణనీయంగా అభివృద్ధి చెందింది, జంటల కోసం అనేక రకాల ఎంపికలను అందిస్తోంది. అండోత్సర్గము ఇండక్షన్ మరియు ఇంట్రాయూటరైన్ ఇన్సెమినేషన్ నుండి ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ మరియు ఇంట్రాసైటోప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజెక్షన్ వంటి అధునాతన చికిత్సల వరకు, మేము వ్యక్తిగత అవసరాల ఆధారంగా చికిత్సలను రూపొందించవచ్చు. జంటలు సకాలంలో వైద్య సలహాను పొందడం మరియు వారి ఎంపికలను ముందుగానే అన్వేషించడం చాలా అవసరం. తాజా సాంకేతికతలు, జన్యు పరీక్ష మరియు వ్యక్తిగతీకరించిన సంరక్షణతో, విజయవంతమైన గర్భధారణ అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయి. స్పెషలిస్ట్‌లుగా, జంటలను కరుణ మరియు నైపుణ్యంతో ఈ ప్రయాణంలో నడిపించడమే మా లక్ష్యం" అని హైదరాబాద్‌లోని బిర్లా ఫెర్టిలిటీ & ఐవిఎఫ్‌లో స్పెషలిస్ట్ డాక్టర్ ఎ. ఝూన్సీ రాణి వివరించారు.

# సంతానోత్పత్తిపై వ్యాధుల ప్రభావం

## భారతదేశంలో పెరుగుతున్న ఆందోళన



ముందడుగు హైదరాబాద్:

భారతదేశంలో వంధ్యత్వ రేట్లు పెరుగుతూనే ఉన్నందున పునరుత్పత్తి ఆరోగ్యంపై అనేక రుగ్మతల ప్రభావం ప్రధాన సమస్యగా మారింది. మధుమేహం, థైరాయిడ్ సమస్యలు మరియు పాలీసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్ వంటి వ్యాధుల పెరుగుతున్న ప్రాబల్యం గర్భం దాల్చడానికి ప్రయత్నించే జంటలకు గణనీయమైన అడ్డంకులను అందిస్తుంది. ఇటీవలి పరిశోధనల ప్రకారం, ఈ వైద్య పరిస్థితులు అండోత్సర్గానికి ఆటంకం కలిగిస్తాయి, హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి మరియు తక్కువ స్పెర్మ్ నాణ్యతను కలిగిస్తాయి, ఇవన్నీ గర్భవతిని పొందడం మరింత కష్టతరం చేస్తాయి. బిర్లా ఫెర్టిలిటీ & ఐవిఎఫ్ హైదరాబాద్‌లోని ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎ. ఝూన్సీ రాణి వివరిస్తూ, “మధుమేహం, థైరాయిడ్ రుగ్మతలు మరియు పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ వంటి వ్యాధులు సంతానోత్పత్తిని గణనీయంగా ప్రభావితం చేస్తాయి మరియు భారతదేశంలో సర్వసాధారణంగా మారుతున్నాయి. ఈ పరిస్థితులు హార్మోన్ల సమతుల్యత, అండోత్సర్గము మరియు స్పెర్మ్ నాణ్యతను ప్రభావితం చేస్తాయి, ఇది గర్భధారణలో ఇబ్బందులకు దారితీస్తుంది. పునరుత్పత్తి ఆరోగ్యంపై వాటి ప్రభావాలను తగ్గించడానికి ముందస్తు రోగనిర్ధారణ మరియు నిర్వహణ కీలకం.

## చెన్నై మెయిన్ రోడ్డుకు గానగంధర్వుడు ఎస్పీబీ పేరు..

# వర్ధంతి రోజున ప్రకటించిన సీఎం స్టాలిన్

ముందడుగు

దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని తీసుకున్నది. తమిళనాడు రాజధాని చెన్నై నగరంలోని ఓ రోడ్డుకు ఎస్పీబీ పేరును పెట్టింది. బాల సుబ్రహ్మణ్యం నుంగంబాక్కం ఏరియాలో నివాసం ఉండేవారు. నుంగంబాక్కంలోని కాందార్ నగర్ మెయిన్ రోడ్డుకు స్టాలిన్ ప్రభుత్వం ఎస్పీబీ పేరు పెట్టింది. ఇకపై కాందార్‌నగర్ మెయిన్ రోడ్డును ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం రోడ్‌గా పిలువనున్నారు. ఈ మేరకు సీఎం స్టాలిన్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఎస్పీబీ తెలుగుతో



పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ, మారాఠీ తదితర భాషల్లో దాదాపు 40వేలకుపైగా గీతాలను ఆలపించారు. ఆయన పేరిట గిన్నిస్ రికార్డు సైతం ఉన్నది. సినీ సంగీతరంగానికి ఆయన చేసిన సేవలకు గాను కేంద్రం 2001లో పద్మశ్రీ, 2011లో పద్మభూషణ్, 2021లో పద్మవిభూషణ్ అవార్డులతో సత్కరించింది. బాలసుబ్రహ్మణం కరోనా బారినపడి కోలుకుంటూ 2020, సెప్టెంబర్ 25న తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయన నాలుగో వర్ధంతి రోజున ఆయన గౌరవార్థం స్టాలిన్ ప్రభుత్వం ఓ రోడ్డుకు ఆయన పేరును పెట్టింది. ఈ సందర్భంగా ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముందడుగు
గురువారం,
26-09-2024,
హైదరాబాద్

# నిజాయితీపరుల సంఖ్య పెంచుదాం

అన్ని జిల్లాలలో కార్యక్రమాలు నిర్వహిద్దాం.. మంచి సమాజం కోసం వినూత్న కార్యక్రమాలు

## కర్నూలులో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ నిజాయితీ అధికారుల సత్కారం..

ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

ముందడుగు కర్నూల్:

తెలుగు రాష్ట్రాలలో గత పధ్నాలుగు సంవత్సరాలుగా సమాజంలో అవినీతి రహిత సమాజంగా పనిచేస్తున్న యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ప్రభుత్వ శాఖలలో పనిచేసిన, పనిచేస్తున్న నిజాయితీ అధికారుల ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ జిల్లా కేంద్రంలోని సస్య హోటల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ రాయలసీమ కో ఆర్డినేటర్ నారాయణ అధ్యక్షత వహించగా ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, మాజీ ఎమ్మెల్యే బక్కిని నర్సింహులు, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

### 10 నిజాయితీ అధికారులకు సత్కారం..

అదురు శివుడు వార్డెన్ బిసి వెల్ఫేర్ అదోని, అబ్దుల్ సలాం అడిషనల్ డిపిఎం అగ్రికల్చర్, ఎస్ మహబూబ్ బాషా పోలీస్ శాఖ, వెంకటేశ్వర్లు ఎసి వెల్ఫేర్, టి అబ్దుల్ సలాం వ్యవసాయ శాఖ (ప్రకృతి వ్యవసాయ విభాగం), ఎం రవి విద్యాశాఖ, టి ప్రసాదరావుఎక్సైజ్ డిపార్ట్మెంట్, వెంకట స్వామి నాయక్ సెరికల్చర్ డిపార్ట్మెంట్, పి వెంకట్ నాయుడు పంచాయతీరాజ్ శాఖ, కె జోనతన్ హెల్త్ డిపార్ట్మెంట్.





ప్రముఖ సంగీత దర్శకులు
ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ

ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వ అధికారి ప్రవర్తన ఏలా ఉందో ప్రజలు చెప్పాలి. అవినీతి నిర్మూలనకు టెక్నాలజీని ఉపయోగించి బయటికి రావాలి. ప్రజా ఉద్యమాలను తీసుకొచ్చే వ్యక్తులు తగ్గిపోతున్నారు. ఉద్యోగుల ఎంపికలో రాజకీయ పైరవీలకు తావివ్వకుండా పారదర్శకంగా జరగాలి. నిజాయితీ అధికారులు మీ మీ పరిధిలో గొప్ప ప్రయత్నం చేశారు. నిజాయితీ అధికారుల సంతతి పెరగాలి. నిజాయితీ అనేది స్కూల్, ఇల్లు, దేవాలయంలో పెరగాలి. మంచి వ్యక్తులతోనే మంచి పాలన, విలువలు గల సమాజం ఏర్పడుతుందన్నారు. మీ అందరిని వెతకడం కోసం మా సంస్థ పెద్ద ప్రయోగమే చేసినట్లు తెలుస్తోంది.. ఇప్పటి సమాజంలో నిజాయితీగా గుర్తింపు తగ్గిపోతుంది. ఆ గుర్తింపు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఇవ్వడం చాలా గర్వకారణం.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం సాగుతూ ఉండాలి..



మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు
మాట్లాడుతూ

సమాజంలో అవినీతి జరుగుతుందని ప్రతి ఒక్కరి అంటుంటారు. కాని కళ్లముందు జరుగుతున్న అవినీతిని ప్రశ్నించడానికి మాత్రం ఎవరూ ముందుకు రావడం లేదు. ముందుగా కనబడిన అవినీతిని ప్రశ్నించండి. మంచిగా పనిచేస్తే రివార్డు ఇవ్వండి, తప్పు చేస్తే శిక్షించండి. ప్రభుత్వాలు ప్రతి సమాచారం ప్రజలకు అందుబాటులో ఉండాలి. మనకు తెలిసిన సమాచారం చెప్పడానికి వెనకడుగు వేద్దాం. మనకెందుకులే అనుకుంటారు. ఆ ఆలోచన మానుకొండి. ఇప్పుడు దేశాన్ని మార్చడానికి 60సంవత్సరాలు యువకులు ముందుకు రావాలన్నారు. సమాజంలో మార్పు వచ్చే ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వాలు కూడా చేయాలన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్
రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ



సమాజంలో ఒక మంచి మార్పు కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఎప్పుడు ముందే ఉంటుంది. గతంలో నిజాయితీగా పనిచేసిన రాజకీయనాయకులను, నిజాయితీగా గ్రామ అభివృద్ధికి కోసం పనిచేసిన సర్పంచులను సత్కరించాం. నిజాయితీకి గుర్తింపు ఇచ్చినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని ఆలోచనతో సంస్థ ముందుకు నడుస్తోంది.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత మూడు, నాలుగు నెలల నుంచి నీతిగా, నిజాయితీగా పనిచేసిన అధికారుల వివరాలను సేకరించాం వారిని ఆత్మీయ సత్కారం పేరుతో సన్మానించాం. అధికారులుగా పనిచేసిన వారు, ఇప్పటికి పనిచేస్తున్నవారిని మొత్తం 16మందిని ఎంపిక చేశామన్నారు. నిజాయితీ అధికారులు, నాయకులు, సర్పంచుల కార్యక్రమం ప్రతి సంవత్సరం కొనసాగుతోంది.. ఈ కార్యక్రమంలో దన్నపునేని అశోక్ కుమార్, డా. స్రవంతి, మీడియా కార్యదర్శి జయరాం, రాయలసీమ సలహదారులు వేణు గోపాల్, రాయలసీమ అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి విక్రమ్, నాగేంద్ర, నాగరాజు, సుంకన్న, నియామత్ భాషా, ఇలియాస్ భాషా, రంగనాయకులు, హైదరాబాద్ బృందం కొమటి రమేష్ బాబు, వరికుప్పల గంగాధర్, జి. హరిప్రకాశ్, ప్రదీప్ రెడ్డి, బత్తిని రాజేశ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.